# Sri Potti Sreeramulu Death Anniversary















**నరసన్నపేట: అమరజీవిని స్మరించుకోవాలి**

పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ ఛార్జి ప్రిన్సిపల్ శాంతి హేమ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. .ఆంధ్రా రాష్ట్ర అవతరణ కోసం ఆత్మార్పణ చేసిన ఆయన సేవలను నేటి తరం స్మరించుకోవాలన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

10m ago / 4 of 55 Pages

0 0 0

# ఘనంగా 'ఆత్మ అర్పణ దినోత్సవం'

విశాలాంధ్ర -నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆత్మ అర్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతి




హేమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగువారు అనుభవించిన వివక్షతను, అభద్రతను వ్యతిరేకిస్తూ ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని 58రోజులు నిరవధికంగా నిరాహార దీక్ష చేసి, ప్రాణ త్యాగం ద్వారా అక్టోబర్ 1వ తేదీ 1953వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు జరిగిందన్నారు. అనంతరం చరిత్ర అధ్యాపకులు, పి.సిహెచ్.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి త్యాగఫలితంగా భాషా ప్రయోక్త రాష్ట్రం ఏర్పాటుకు పునాది వేశారన్నారు. ఈ సంధర్భంగా కళాశాల విధ్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించి, విజేతలకు ఇంఛార్జ్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్ బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.